తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
శుక్రవారం 22 మార్చి 2024
పేజీలు : 08



Follow :

## పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా... సరిహద్దు వెంట పటిష్ట నిఘా ఉంచాలి

- గతంలో ఎన్నికల కేసుల్లో ఉన్న వారిని బైండోవర్ చేయాలి
- సైబర్ మోసాలు గంజాయి కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలి
- కేసుల దర్యాప్తులో టెక్నికల్ ఆధారాలు సేకరించాలి
- సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లా పోలీస్ కార్యాలయం నందు గురువారం ఏఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే కోదాడ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులు వేగంగా దర్యాప్తు చేసి, చార్జ్ షీట్ త్వరగా కోర్టులకు పంపించాలని అన్నారు.ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా చేయాలని, కేసు ఆధారాలుగా టెక్నికల్ ఆధారాలను రికార్డ్ చేసుకోవాలని, దొంగతనం కేసులు త్వరగా చేదించాలని అధికారులకు సూచించారు.గంజాయి కేసుల నమోదు, సైబర్ నేరాల నమోదు రికవరీలలో ప్రణాళిక

మిగతా 2లో..

# భద్రతమస్తు..

## మహిళలకోసం టీ-సేఫ్ యాప్

**నల్లగొండ బ్యూరో, మార్చ్,22 (జనంసాక్షి):**
**తెలంగాణ పోలీసులు రూపొందించిన టీ–సేఫ్ యాప్ వనితల భద్రతకు రక్షణ కవచంగా మారనుంది. ట్రావెల్ సేఫ్ పేరిట తెలంగాణ మహిళా భద్రత విభాగం ఈ సేవల్ని అందుబాటులోకి తెచ్చింది. చేతిలో కేవలం బేసిక్ ఫోన్ ఉన్నా టీ–సేఫ్ సేవలను పొందవచ్చు. ఈ యాప్‌తో పోలీసుల పర్యవేక్షణలో రాత్రివేళల్లో భయం లేకుండా గమ్యస్థానానికి ప్రయాణించవచ్చు.**

తెలంగాణ పోలీసులు రూపొందించిన టీ–సేఫ్ యాప్‌ను రాష్ట్ర సచివాలయంలో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. దీని ద్వారా రాత్రివేళల్లో మహిళల ప్రయాణ భద్రతను పోలీసులు పర్యవేక్షిస్తూ ఉండవచ్చు. ప్రయాణ సమయాల్లో ఒంటరిగా ఉన్నప్పుడు అనుకోని సంఘటనలు సంభవిస్తే పోలీసుల సహాయాన్ని తీసుకోవడానికి ఈ యాప్ ఉపయోగపడుతుంది. ఇబ్బందిలో ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌కు ఎస్‌వోఎస్ మెసేజ్ వెళుతుంది. సహాయం కోరిన వారు ఎక్కడ ఉన్నారనేది పోలీసులకు యాప్ ద్వారా సులువుగా తెలుస్తుంది. ఎస్‌వోఎస్ మెసేజ్ పంపిన కొన్ని నిమిషాల్లోనే ఘటనా స్థలానికి చేరుకునేలా యాప్‌ను డిజైన్ చేశారు. మహిళలు తక్షణ సహాయం కోసం లైవ్ లొకేషన్ షేర్ చేయడానికి ప్రయాణ మార్గం నావిగేట్ చేయడానికి, ఆకస్మిక మార్పులు జరిగితే పసిగట్టి పోలీసులను అప్రమత్తం చేయడానికి అవసరమైన అనేక ప్రత్యేక ఫీచర్లు ఉన్నాయి.

**పనితీరు..**
సర్వీస్ వినియోగదారుల నుంచి పాస్‌కోడ్ అలర్ట్ రాకపోయినా, ఎక్కువ సార్లు పాస్‌కోడ్‌ను తప్పుగా పంపించినా, తెలంగాణ రాష్ట్ర సరిహద్దులను దాటినా, ఎక్కువ సమయం ఎక్కడ్కైనా ఆగినా, ప్రయాణ మార్గం మారినా, టీ%--%సేఫ్ కంట్రోల్‌రూం నుంచి నేరుగా డయల్ 100కు ఆటోమేటిక్ కాల్ వెళుతుంది. వెంటనే స్పందించి సురక్షితమని చెబితే సరిపోతుంది. లేదంటే నిమిషాల్లోనే పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి రక్షిస్తారు.


**ఇలా ఉపయోగించుకోవాలి..**
100 లేదా 112 నంబర్‌కు ఫోన్ చేసి ఐవిఆర్ ఆప్షన్ ద్వారా 8నంబర్‌ను ఎంపిక చేసుకొని మానిటరింగ్ రిక్వెస్ట్ పెట్టాలి. వెంటనే పోలీసుల మానిటరింగ్ మొదలువుతంది.
ఉమెన్ సేఫ్టీ వెబ్‌సైట్‌లోకి వెళ్లి టీ – సేఫ్ సర్వీస్ స్పేస్‌ను అసెస్ చేయడం ద్వారా వెంటనే పోలీసుల పర్యవేక్షలోకి వెళ్లవచ్చు.
గూగుల్ ప్లేస్టోర్‌లో టీ – సేఫ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
బేసిక్, స్మార్ట్, ఆండ్రాయిడ్ ఫోన్ ఏద్కైనా ప్రతి 15 నిమిషాలకు ఒకసారి ఆటోమేటిక్ సేఫ్టీ మెసేజ్ వస్తుంది. వాటికి మనం నాలుగు అంకెల సీక్రెట్ పాస్‌కోడ్‌ను పంపించాలి.

మిగతా 2లో..

**అతడో గ్రామానికే ఉన్నస్థాయి ప్రభుత్వ ఉద్యోగి.. పేరుకే ప్రభుత్వ ఉద్యోగమైనా.. అతడు మాత్రం ఊర్లోని అన్ని వ్యవహారాల్లో తలదూర్చి లేని పోని సమస్యలను సృష్టించి తద్వారా అందినకాడికి సొమ్ముచేసుకుంటున్నాడు. వృత్తిపరంగా తన ముఖ్యవిధి ప్రభుత్వ ఫలాలను గ్రామప్రజలకు అందించేది పోయి.. అతడు వ్యవహరిస్తున్న తీరుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.పైగా ఈ మహానుభావుడు గత ప్రభుత్వహయాంలో ఓ అమాత్యుడి అండతో విచ్చలడిగా చెలరేగిన వైనం అంతా..ఇంతా కాదు.. ప్రభుత్వం మారినా తన ఆగడాలు మాత్రం ఆగడంలేదు. అధికారులకు అమ్యామ్యాలు ముట్టజెప్పి తన దందా యధేచ్ఛగా కొనసాగిస్తున్నాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇతని వ్యవహారంపై విచారణ చేయించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.**

# పంచాయితీలో కాసుల రమణ

- పడగ నీడలో పంచాయితీ కార్యదర్శి
- మాజీ అండతో "మనీ" హరణ
- బీఆర్ఎస్ అండతో బరితెగించిన కార్యదర్శి





**రఘునాథపాలెం, మార్చి 21, (జనంసాక్షి) :** అంతటాడు.. ఇంతంటాడు... అన్నిటికీ తనే ముందుంటా అంటాడు.. ఊర్లో శు భకార్యమైనా, అశుభ కార్యమైనా.. విందు ఏదైనా.. ఈ సారును ప్రసన్నం చేసుకోవాల్సిందే... తీయటి మాటలు చెబుతాడు.. అంతా తానే అంటాడు.. సమస్యను తానే సృష్టిస్తాడు.. దానికి పరిష్కారం తానే చూపిస్తానంటాడు.. కాసుల కోసం కక్కుర్తి పడతాడు.. నమ్మిన వాళ్లను గొంతు కోయటంలో ముందుంటాడు.. మండల పరిధిలోని పాపటపల్లి గ్రామపంచాయతీలో

మిగతా 2లో..

## రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ సీనియర్ నేత దుర్మరణం

**మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగం గిరి యాదవ్ రోడ్డు ప్రమాదం మృతి**
**ముగ్గురికి తీవ్ర గాయాలు**
**క్షతగాత్రులను యశోద ఆసుపత్రికి తరలించారు**



**మర్రిగూడ, మార్చి 21, జనం సాక్షి:**
మర్రిగూడ మండలంలోని సరంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగం గిరి యాదవ్ రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం వనస్థలిపురం నుండి సదాశివపేట వెళుతుండగా ఔటర్ రింగ్ రోడ్డుపై పటాన్ చెరువు వద్ద ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి కారు వేగంగా ఢీకొట్టడం వలన ఈ ప్రమాదం జరిగిందని, ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలు క్షతగాత్రులను యశోద ఆసుపత్రికి తరలించినట్లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చెరువు ఏరియా ఆసుపత్రికి తరలించారు అని తెలిపారు.

# పంచాయితీలో కాసుల రమణ

పంచాయితీ కార్యదర్శి చేస్తున్న నిర్వాకం అంతా ఇంతా కాదు. గత ప్రభుత్వ హయాంలో మాజీ అమాత్యుని అండతో పెట్రేగిపోయాడు. ప్రభుత్వం మారినా ఆయన తీరు మాత్రం మారలేదు. అదే గ్రామంలో తిష్ట వేసుకొని కూర్చున్నాడు. తను దోచుకున్న పాపపు సొమ్ములో ఉన్నతాధికారులకు వాటాలు ఇస్తూ స్థానాన్ని పదిలపరుచుకున్నాడు. గ్రామంలో ఎలాంటి కార్యక్రమం జరిగినా ఈయన అనుమతి తీసుకోవాల్సిందే. రాజకీయ నాయకుడు కన్నా ఎక్కువ దర్జా వెలగబెడుతున్నాడు. తన సామాజిక వర్గానికి చెందిన ఒక నాయకుడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో చక్రం తిప్పిన రోజుల్లో అతని అండతోనే గ్రామంలో అవినీతికి తెరలేపాడు. ఇప్పటికీ అదే పడగ నీడలో తన అధికార దర్పాన్ని వెలగబెడుతూ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నాడు. గ్రామంలో ఓ వ్యక్తి భవన నిర్మాణం కోసం అనుమతి తీసుకునేందుకు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వానికి చెల్లించే చలానా పుట్టిన తర్వాత, ఈయన స్వయంగా వెళ్లి మరో 10 వేలు అదనంగా తనకు ముట్ట చెప్పాలని అడిగినట్లు సమాచారం. ఈ అధికారి కథ , చరిత్ర అవినీతిమయం. గతంలో ప్రజల నుండి వసూలు చేసిన ఇంటి పన్నులు ప్రభుత్వానికి చెల్లించకుండా తన వ్యక్తిగతానికి వాడుకోవడంతో గతంలో రెండు సార్లు సస్పెండ్ అయ్యాడు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా, ఖమ్మం నగర బీఆర్ఎస్ నాయకుడు గ్రామంలో తన ఉనికిని కాపాడుకునేందుకు తన సామాజివర్గానికే చెందిన ఈ అధికారికి పోస్టింగ్ ఇప్పించాడు. తప్పు చేసినా సరియైన చర్యలు తీసుకోకపోగా, మళ్లీ తాను విధుల్లోకి చేరెందుకు సహకరించినందుకు కొంతమంది అధికారులకు భారీగా ముడుపులు అందినట్లు సమాచారం. ఇతను విధుల్లో కంటే బయట విషయాలపైనే ఎక్కువ దృష్టి సాదిస్తాడు. అనధికారికంగా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆ శాఖ ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఈ అధికారి మాత్రం నిబంధనలను పట్టించుకోడు. తనకున్న తన సామాజిక వర్గ రాజకీయ నాయకుడి అండతో ఎవరిని లెక్కచేయకుండా వ్యవహరిస్తున్నాడు. ఇలాంటి అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంలో మీన వేషాలు లెక్కించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారి ఈ విషయంపై దృష్టి సారించి చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## భద్రతమస్తు..

**విద్యార్థినులకు రక్షణ**
**కుంచం కావ్య , ఉమెన్స్ డిగ్రీ కళాశాల, నల్లగొండ**
**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్.**



తెలంగాణ పోలీస్‌శాఖ కొత్తగా రూపొందించిన టీ–సేఫ్ యాప్ పట్టణ ప్రాంతాల్లో చదివే విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరం. రాత్రివేళ ఒంటరిగా ప్రయాణించాల్సి వస్తే ఈ యాప్ రక్షణగా ఉంటుంది. మనం పోలీసుల నిఘాలోనే ఉన్నామనే ధీమా ధైర్యాన్ని ఇస్తుంది. మహిళల కోసం ఇలాంటి మంచి యాప్‌ను తయారు చేసిన రాష్ట్ర పోలీస్ శాఖకు అభినందనలు.

**ఇతరులకు వివరిస్తా..**
**స్పందన : నాగార్జున డిగ్రీ కళాశాల, నల్లగొండ**
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు.



ఇటీవల పోలీస్‌శాఖ రూపొందించిన ఈ యాప్ గురించి తెలిసింది. అనేక సందర్భాల్లో మహిళలు ఒంటరిగా ప్రయాణించాల్సి ఉంటుంది. వారికి ఇది చాలా ఉపయోగం. మనం సురక్షితంగా ప్రయాణించవచ్చుననే భరోసా ఉంటుంది. ఈయాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటాను. ఇతరులకూ వివరిస్తాను. ఉపయోగించేలా అవగాహన కల్పిస్తాను.

# ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో బయటపడ్డ భారీ అవినీతి..

**గ్రామపంచాయతీ పనుల్లో రికార్డులు లేవు, కొలతలు లేవు, పనులన్నీ అసంపూర్తి..**

**బాధ్యుల నుంచి రికవరీ చేస్తామన్న జిల్లా అధికారులు..**




తుంగతుర్తి మార్చి 21 (జనంసాక్షి):
తుంగతుర్తి మండలంలో 13వ విడత జాతీయ ఉపాధి హామీ లో భారీ అవినీతి జరిగింది. ఈ మేరకు గురువారం నిర్వహించిన సామాజిక తనిఖీల్లో భాగంగా పూర్తిస్థాయిలో రికార్డులు, జిల్లా అధికారులు పరిశీలించారు. ఈ మేరకు సంతకాలు, చేయని పనులకు కూడా డబ్బులు చెల్లించినట్లు మొత్తంగా నాలుగు లక్షల 45,517 రూపాయల భారీ అవినీతి జరిగిందని తెలిపారు. దీనికి బాధ్యులైన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని డి ఆర్ డి ఎ పి డి మధుసూదన్ రాజ్ తెలిపారు. మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీలో కొత్తగూడెం 7450 రూపాయలు గానుగ బండ 6000 రూపాయలు మానాపురం 6400 రూపాయలు రావులపల్లి ఎక్స్ రోడ్ 11000 రూపాయలు సింగారం తండా 5700 రూపాయలు గొట్టిపర్తి 4000 రూపాయలు కాశీ తండాలో 9300 రూపాయలు రామన్నగూడెం లో 8870 రూపాయలు ఏనకుంట తండా 12వేల 175 రూపాయలుగుడి తండ 1000 రూపాయలు సూర్య తండలో 7000 రూపాయలు బాపన్ భాయ్ తండా 4691 రూపాయలు బండారామారం 11194 రూపాయలు మంచి తండా78297 రూపాయలుసంగం 29182 అన్నారం 8031 వెంపటి 2000 తూర్పు గూడెం 4000 వెలుగు పల్లి 20,356 కేశవపురం 39061 రావులపల్లి 24000 దేవుని గుట్ట తండా 12253 తుంగతుర్తి మండల కేంద్రంలో అత్యధికంగా132903 రూపాయలు అవినీతి జరిగిందని తెలిపారు మొత్తం మండలంలో రికవరీ4,45,517 రూపాయలు నమోదు చేసినట్లు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ , టెక్నికల్ అసిస్టెంట్ పై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి శైలజ ఎంపీడీవోలు శేష శర్మ, భీమ్ సింగ్ నాయక్, ఏపీఓ వెంకన్న, ఆనంద్, టెక్నికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా... సరిహద్దు వెంట పటిష్ట నిఘా ఉంచాలి



ప్రకారం పని చేయాలని అన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. ఎన్నికల వేళ జిల్లా సరిహద్దు వెంట అక్రమ రవాణా, అక్రమ కార్యకలాపాలు జరగకుండా పటిష్ట నిఘా ఉంచాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించి జిల్లాలోకి అక్రమ సరఫరా లేకుండా నిరోధించాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఇతర శాఖ సిబ్బందితో సమన్వయముతో టీమ్స్ వర్క్ చేయాలని అన్నారు. డయల్ 100 ఫిర్యాదుల పై స్పందన వేగంగా ఉండాలని బ్లూ కొట్స్ సిబ్బంది విధులు సమర్ధంగా నిర్వహించాలని కోరారు. రోడ్డు భద్రత విషయంలో నిత్యం తనిఖీలు చేస్తూ ఎన్ఫోర్స్మెంట్ కఠినంగా నిర్వహించాలని అన్నారు. ఓపెన్ డ్రింకింగ్, అక్రమ రవాణా, అక్రమ కార్యకలాపాలపై, గంజాయి రవాణా, వినియోగంపై చట్టపరమైన చర్యలు తీసుకుని వాటిని నివారించడం కోసం అనుక్షణం కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పాండరి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి, సీఐలు చరమంద రాజు, రజితా రెడ్డి, రాము, రామకృష్ణారెడ్డి, లక్ష్మినారాయణ, డీసీఆర్బీ, ఐటీ కోర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలి

## అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్



ఖమ్మంఅర్బన్, మార్చి21(జనంసాక్షి)
లోక్‌సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, ప్రింటింగ్ ప్రెస్, పెట్రోల్‌బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ సాధారణ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి రాజకీయ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణ పనులు చేయాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ తేది సమీపిస్తున్నందున వివిధ రాజకీయ పార్టీలు తమ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్ లకు వస్తారని, అయితే అనుమతి పొందిన వాటిని మాత్రమే ముద్రించాలని ఆయన అన్నారు. పార్టీలు తాము ప్రచురించవలసిన వివరాలకు సంబంధించిన అంశాలను నిర్ణీత ప్రొఫార్మాలలో సమర్పించాలని, అట్టి వాటిని పరిశీలించి అనుమతించడం గాని, తిరస్కరించడం గాని జరుగుతుందని తెలిపారు. పోస్టర్లు గాని, కరపత్రాలు గాని, ఇతర ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రించుటకు ముందుగా ఇద్దరు వ్యక్తులు తనకు పబ్లిషర్ తెలిసినట్లుగా ధృవీకరిస్తూ ఇచ్చిన డిక్లరేషన్ కాపి రెండు పత్రాలను పబ్లిషర్ నుండి పొందిన తరువాతనే సదరు ప్రింటరు ముద్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రచురించే ప్రచార సామాగ్రిపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా, సెల్ నెంబర్, ప్రచురణ ప్రతుల సంఖ్య, ప్రచురించే అభ్యర్థి పేరు, చిరునామా వివరాలు తప్పని సరిగా ముద్రించాలని తెలిపారు. ముద్రితమైన ప్రచార సామాగ్రి ప్రతి పై ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్ తో పాటు సూచించిన ప్రొఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, ప్రింటింగ్ చేయడానికి వసూలు చేసిన మొత్తం (ధర)కు సంబంధించిన వివరాలను సమర్పించాలని ఆయన తెలిపారు. ప్రింటింగ్, పబ్లిషర్ పేరు లేకుండా ఎన్నికల అంశాలతో ముడిపడిన పోస్టర్లు, కరపత్రాలు,ఇతర ప్రచార సామాగ్రిని ముద్రించినా, నిర్దేశించిన సంఖ్యకు మించి ముద్రించినా ఎన్నికల ప్రవర్తనా నియమావళిలోని ప్రజాప్రాతినిధ్య చట్ట ప్రకారం చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. పెట్రోల్ బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులు రోజువారి లావాదేవీల వివరాలు, డబ్బు లావాదేవీలు జరిపే వారి వివరాలు తెలియజేసి వాటికి సంబంధించిన విక్రయాలు నగదుకు సంబంధించి వివరాలు తెలియాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి మురళీధర్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ ప్రింటింగ్ ప్రెస్, పెట్రోల్ల బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల లో తరగతి గదిని కిరాయి రూమ్ గా మార్చింది ఎవరు..

**జిల్లావ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తం**

**తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ డిమాండ్**

**మహమ్మద్ సౌబాన్ జిల్లా కమిటీ సభ్యులు**



దేవరకొండ జనంసాక్షి మార్చి 21

దేవరకొండ మండలంలో చింత బావి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తరగతిగదిని కిరాయి రూమ్ గా మార్చడం జరిగిందని,ఒకే తరగతి గది ఉండడం వలన విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది లకు గురై పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి వచ్చిందని యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు మహమ్మద్ సౌభన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురువారం యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలకు సందర్శించడం జరిగిందని,పాఠశాల తరగతి గదిని చూసి అక్కడ ఉన్నటువంటి ప్రధాన ఉపాధ్యాయులకు వివరాలు అడగాలా ఉపాధ్యాయుడు వివరిస్తూ చింత బావి గ్రామ సర్పంచ్ గ్రామంలో రోడ్డు వేస్తున్న సందర్భంలో అక్కడ పని చేస్తున్నటువంటి కూలీలకు ప్రాథమిక పాఠశాల తరగతి గదిని ఇవ్వడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు సందర్శించిన మహమ్మద్ సౌబన్ మాట్లాడుతూ గుడి బడి లాంటిదని,బడిని కిరాయి కొట్టుగా చేసిన వారి పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే మంచి చదువు,మంచి ఉద్యోగాలు వస్తాయని నమ్మకంతో ఉన్నటువంటి విద్యార్థులకు విద్యకు దూరం చేసే విధంగా చేస్తున్నటువంటి వారి పైన అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు



# మోసపూరితంగా చేసిన పట్టాలను దళితులందరికీ సమాన భాగాలు చేయాలి

గుండాల మార్చి21 (జనంసాక్షి):

యాదాద్రి జిల్లా గుండాల మండలంలోని బండ కొత్తపల్లి గ్రామంలో దళితులు సమస్యను పరిష్కరించాలంటూ తాహాసిల్దారు జలజ కుమారికి వినతి పత్రం అందజేశారు. వివరాల్లోకెళ్తే బండ కొత్తపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 27, 28, 239,99 సుమారు 50 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ ప్రభుత్వం దళితులకు అందించిన భూమిని నమ్ముకొని సుమారు 100 కుటుంబాలు సేద్యం చేసుకుని బతుకుతున్నాము. కొంతమంది టిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని తనకు అనుకూలమైన వారికి లంచాలు ఇచ్చి పట్టాలు చేయించారు. అట్టి పాలీ భాగాల భూమిని దళితులందరికీ పట్టా చేయించాలని మోసపూరితంగా వ్యవహరించిన వ్యక్తుల పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పల్లెల అభివృద్ధి

**సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న**

**కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఒగ్గు దేవయ్య**



పెన్ పహాడ్, మార్చి 21 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీతోనే పల్లెల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఒగ్గు దేవయ్య అన్నారు, గురువారంమండల పరిధిలోని నాగుల పహాడ్ గ్రామంలో స్మశాన వాటిక వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి రూ. 5 లక్షల నిధులు మంజూరు కావడంతో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఒగ్గు దేవయ్య పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఈ నిధులు రావడానికి సహకరించిన మాజీ మంత్రి, పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు పెరపంగి కొండలు, గంగ పూరి దుర్గయ్య, మీసాల సోమయ్య, వీరయ్య, లింగయ్య, వెంకన్న, నాగరాజు, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు...

# వేసవిలో నీటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం**



పెన్ పహాడ్, మార్చి 21 (జనం సాక్షి) : వేసవిలో నీటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు నీట నందించాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం అధికారు లను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గడిచిన మూడు నెలల కాలంలో జరిగిన అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. చీదేళ్ళ గ్రామ ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి తమ గ్రామంలో నీటి సమస్య ఉందని పరిష్కరించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఈఓ చంద్రశేఖర్ అన్నారం గ్రామంలో ఉన్న సబ్ సెంటర్ కు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరిగిందని వెంటనే పునరుద్ధరించాలని సమావేశంలో విద్యుత్ శాఖ ఏఈ పావనిని కోరారు. నాగులపాడు గ్రామంలో ఉన్నటువంటి లెవెన్ కెవి విద్యుత్ వైర్లు ఇండ్ల మీద నుంచి వెళ్తున్నాయని వాటి వల్ల ప్రజలకు విద్యుత్ షాక్ తగిలి మరణించే అవకాశం ఉన్నందున వాటి మార్పిడికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి,పిఎసిఎస్ చైర్మెన్ నాతల జానకి రాంరెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తాసిల్దార్ మహేందర్ రెడ్డి,సూపరిడెంట్ బాణాల శ్రీనివాస్,ఎంపీఓ నరేష్,ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు...

# నేడు ప్రపంచ జల దినోత్సవ వేడుకలు



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

జీవకోటికి నీరే ప్రాణాధారమని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాస్ అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న ప్రపంచ జన దినోత్సవం-2024 వేడుకల పోస్టర్ ను ఆ ఆ సంఘ జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబుతో కలిసి ఆవిష్కరించారు. నేడు వరల్డ్ వాటర్ డే ను పురస్కరించుకొని విద్యార్థులకు నీటి సంరక్షణ - మన బాధ్యత అంశంపై జిల్లా స్థాయి అవగాహన సదస్సును జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు రమేష్ బాబు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 6 నుండి 9 తరగతుల విద్యార్థులకు నీటి సంరక్షణ ప్రయోగాలు, ప్రాజెక్టుల ప్రదర్శన,నీటి పొదుపు, నీటి సంరక్షణ సంబంధిత డ్రాయింగ్ డిస్ప్లే పోటీలు,పోస్టర్ ప్రెజెంటేషన్ తో పాటు డాన్సులు, కళాత్మక స్కిట్స్ తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు జెవివి నాయకులు వల్లపట్ల దయానంద్, తల్లాడ రామచంద్రయ్య, షేక్ జాఫర్, సోమ సురేష్ కుమార్ తెలిపారు. విజేతలకు మొమెంటోలు, ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

# బార్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం



హుజూర్ నగర్ , మార్చి 21 (జనంసాక్షి) :

న్యాయవాదుల బార్ అసోసియేషన్ కు నిర్వహించ తలపెట్టిన ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు మంత్రి ప్రగడ సుందర రాఘవరావు, ఒట్టికూటి అంజయ్యలు గురువారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. అన్ని పదవులకు నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఒక్కొక్క పదవికి ఒక్కొక్క నామినేషన్ మాత్రమే మిగిలినందున బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైనట్లు వారు తెలిపారు. అధ్యక్షులుగా సాముల రామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా జక్కుల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా జక్కుల వీరయ్య, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా గుగులోతు వెంకటేష్ నాయక్, కోశాధికారిగా బానోతు సురేష్ కుమార్, లైబ్రరీ కార్యదర్శిగా చిత్రం విశ్వనాథం, కార్యవర్గ సభ్యులుగా ఉదారి యాదగిరి, కమతం నాగార్జున, గొట్టే ప్రశాంత్, రామినేని వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు రాఘవరావు, అంజయ్య లు ప్రకటించారు. కాగా సహాయ కార్యదర్శి పదవికి నలుగురు నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ వారందరూ తమ, తమ నామినేషన్ లను ఉపసంహరించుకోవడంతో ఆ పదవిని ఖాళీగా ఉంచినట్లు వారు వివరించారు. కాగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన న్యాయవాదుల బార్ అసోసియేషన్ కార్యవర్గానికి పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



**పెన్ పహాడ్ మార్చి 21 (జనంసాక్షి) :**

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వెటర్నరీ ఇన్చార్జి డాక్టర్ ఎర్రం శెట్టి కిరణ్ కుమార్ అన్నారు, గురువారం దూపహాడ్ పొట్లపహాడ్ గ్రామాల్లో జాతీయ గాలుకుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా 190 పశువులకు టీకాలను అందించినట్లు తెలిపారు వైరస్ వల్ల వచ్చే గాలికుంటు వ్యాధి టీకాలతోటి మాత్రమే నివారణ ఉంటుందని, రైతులు ఈ ఉచిత టీకాల పంపిణీని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, %జీజశీ% స్వరూప్, గోపాలమిత్రలు సైదయ్య, మహబూబ్ అలీ, సైదులు, వెంకన్న, నగేష్, సిబ్బంది జుబేర్ ఖాన్, రైతులు తదితరులు పాల్గొన్నారు...

# కొండమల్లేపల్లిలో ఎస్ఆర్ ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించిన ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి



కొండమల్లేపల్లి మార్చి 21 జనం సాక్షి :

వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలని కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ ఫుడ్ కోర్టును ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి,చందా ధనుంజయ, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్ ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కైసర్ ఖాన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, మాజీ ఎంపీటీసీలు మాడుగుల యాదగిరి, ఇస్లావత్ శంకర్, మాజీ ఉపసర్పంచ్ చందూరు వెంకటేశ్వర్లు,చింతకుంట్ల మాజీ ఉప సర్పంచ్ యేకుల సురేష్, ఏరుకొండ రాము మాజీ వార్డు సభ్యులు సాయి, జితేందర్ యాదవ్, నవకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ రవీందర్ నాయక్

కూసుమంచి, మార్చి21(జనంసాక్షి)



ఈ రోజు రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ ఖమ్మం జిల్లాను సందర్శించారు. మొదట కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా వైద్య ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం సందర్శించి జిల్లా వైద్య శాఖ ప్రోగ్రాం అధికారుల సమావేశంలో పాల్గొని జిల్లాలో అమలు అవుతున్న ఆరోగ్య కార్యక్రమాలైన, మాతా శిశు సంక్షేమ కార్యక్రమం, ఇమ్యూనైజేషన్ కార్యక్రమం, జాతీయ ఆరోగ్య మిషన్, జాతీయ కీటక జానిత రోగ నివారణ కార్యక్రమం, జాతీయ కుష్ఠ నివారణ కార్యక్రమం, అసంక్రమణ వ్యాదుల నివారణ కార్యక్రమం మొదలైన కార్యక్రమాల పై రివ్యూ చేసారు. ప్రోగ్రాం అధికారులు కార్యక్రమ అమలులో నిబద్ధత పాటించి అమలు పరచాలని అప్పుడే ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందుతాయని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలులో అధికారులు చొరవ చూపి అమలైన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి జిల్లాను రాష్ట్రంలో నెంబర్ వన్ గా ఉంచాలని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రి లలో సీ సెక్షన్ ఆపరేషన్ లు తగ్గించి సాధారణ ప్రసవాలను పెంచే విదంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ లు డాక్టర్ సైదులు, డాక్టర్ సీతారం, డి.ఐ.ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ చందు నాయక్, డి.ఎల్.ఓ డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ భాస్కర్ నాయక్, డెమో కాశీనాథ్, ఎన్ హెచ్ ఎం డి పి ఓ నీలోహన మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## గాలికుంటు వ్యాధి టీకాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

**తుంగతుర్తి మార్చి 21 (జనంసాక్షి):**
పశువులలో వచ్చే గాలు కుంటి వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రవి ప్రసాద్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పశువులకు గాలుకొంటూ వ్యాధి టీకాల కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రతి రైతు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించుకోవాలని లేనిపక్షంలో పశువులు మరణించే ప్రమాదం ఉందన్నారు. పాలిచ్చే పశువుల్లో టీకాలు వేయించినట్లయితే పాల దిగుబడి పూర్తిగా పడిపోయే అవకాశం ఉందన్నారు సూడి కట్టిన పశువులు గాలుకుంటి వ్యాధి సోకినట్లయితే కడుపులో దూడలు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ మేరకు 197 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఇట్టి టీకా కార్యక్రమం వచ్చే నెల 14 వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు సుష్మ బుచ్చిబాబు మహేష్ రైతులు ఫజారుద్దీన్ ,రాజు, వీరయ్య వెంకన్న శీను తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యల తో అధిక పోషకాలు



చింతపల్లి మార్చి 21(జనం సాక్షి) చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో అంగనివాడి కేంద్రాలలో పోషణ పక్షం చిరుదాన్యాల ప్రాముఖ్యత పై సూపర్ వైజర్ అంజమ్మ అవగాహన కల్పించారు. సూపర్ వైజర్ మాట్లాడుతూ కిశోర్ బాలికలు రక్తహీనత బారిన పడకుండా వారానికి ఒక సారి ఐరన్ మాత్రలు వేసుకోవలని గర్భిణి స్త్రీలైతే రక్తహీనత తగ్గించడానికి భోజనంలో సమతుల ఆహారం అనగా పప్పుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యలు,పండ్లు,పాలు,మాంసం,మొదలైనవి తీసుకోవాలని అదేవిదంగా వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని అన్నారు ఈకార్యక్రమంలో తీదేడు క్లస్టర్ అంగనివాడి సూపర్ వైజర్ ఎలుగాపురి అంజమ్మ, అంగనివాడి టీచర్స్: ఎర్రాడి వెంకటమ్మ,, స్వప్న,లక్ష్మీ, కవిత,ఆయాలు,ఆశ వర్కర్స్ అంజమ్మ, భాగ్యమ్మ, బాలింతలు, పిల్లల తల్లులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం అవగాహన సదస్సు



చందంపేట మార్చి 21 జనంసాక్షి :
చందంపేట మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో అంగన్ వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతిరోజు అన్నిపోషక విలువలు కలిగిన ఆహరపదార్థాలు, “సిరిధాన్యాలు” తమ ఆహరంలో భాగంగా ఉండేటట్లు చూసుకోవాలని ఆమె సూచించారు. మన పరిసర ప్రాంతాల్లో లభించే ఆకు కూరలు మునగాకు, పాలకూర, గొంగూర, బొప్పాయి, జామకాయ, మునగకాయలు తో మంచి పోషకవిలువలు లభిస్తాయి అని ఆమె అన్నారు. ముఖ్యంగా గర్భం దాల్చినప్పటి నుండి పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని తెలిపినారు ప్రతి ఒక్కరూ వారి బిడ్డలను తప్పకుండా చదివించాలి బాల్యవివాహాలను సమూలంగా నిర్మూలించాలని బాల్య వివాహాలు గ్రామాలలో తాండాలలో జరిపితే ఐ సి డి ఎస్ అధికారులకు తెలియ జేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు,తల్లులు, గర్భిణీలు అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవు... తాసిల్దార్ రమణారెడ్డి హెచ్చరిక..



తుంగతుర్తి మార్చి 21 (జనం సాక్షి)
ప్రభుత్వ స్థలాలను ఆక్రమించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించే లేదని అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని తాసిల్దార్ రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మద్దిరాల రోడ్డులో గల సర్వేనెంబర్114 ఏ లో ప్రభుత్వ భూమి పద్దెనిమిది గుంటలు ఉందని తెలిపారు. ఇట్టి భూమిని ఎవరైనా ఆక్రమించిన ఎడల సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులవుతారని తెలిపారు ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ మెహమూడ్ అలీ పోలీసులు పాల్గొన్నారు.

# పెండింగు జీతాల కోసం నిరవధిక సమ్మె

### ఎన్హెచ్ఎం స్కీంలో పనిచేయుచున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఏఎన్ఎంల పెండింగు జీతాల కోసం

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి

నల్గొండటౌన్, మార్చి 21(జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్రంలోని ఎన్ స్కీంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్/కాంట్రాక్టు సిబ్బందికి పెండింగులో ఉన్న వేతనాలు మరియు 7 నెలల పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం రోజున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డిఎంఫ్ఓ కార్యాలయంలోని సూపరిండెంట్ మంజులత సమ్మె నోటీసు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు నెలల వేతనాలు మరియు పిఆర్సి ఏరియర్స్ ఏడు నెలల డబ్బులు చెల్లించాలని అనేక రోజుల నుంచి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు ఈ నెల 22వ తేదీ లోపు వేతనాలు ఏరియర్స్ బకాయిలు చెల్లించకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్తామని అన్నారు ,ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం 1000 కోట్ల నిధులను వెంటనే ఇవ్వాలని అన్నారు, కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతోనే కార్మికులకు వేతనాలు అందించడం లేదని అన్నారు. ఎన్హెచ్ఎం స్కీంలో దాదాపు ఆల్ క్యాడర్స్ 2వ ఎఎన్ఎంలు, ఆర్బీఎస్కె డాక్టర్లు, ఎం.ఎల్.హెచ్.పిలు, అర్బన్ హెల్త్ సెంటర్ సి.ఓ., అకౌంటెంట్, ఎంఎన్ఏ, వాచ్మెన్ మరియు స్వీపర్, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నిషియన్, స్టాఫ్ నర్సు, సపోర్టింగ్ స్టాఫ్, డిఇఓ, కాంటిజెంట్ వర్కర్స్, లాంటి దాదాపు 78 క్యాడర్లలలో సుమారు 17,514 మంది ఉద్యోగులు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంలో గత అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని, ఈ ఉద్యోగులు నిత్యం క్రింది స్థాయి ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ అనేక ప్రాంతాల నుండి విధులకు హాజరవుతుంటారని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరు పేద, మధ్య తరగతి చెందినవారు. ప్రతినెలా 1వ తేదీన జీతం అందితే తప్ప వారి కుటుంబాలు నడవని పరిస్థితి లేదు. గత 2నెలలుగా జీతాలు అందకపోవటంతో కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉన్నదని, ఇంటి కిరాయిలు, పిల్లల ఫీజులు, కుటుంబ పోషణ కష్టంగా మారిందని, ఇట్టి విషయమై గతంలో అనేక సందర్భాలు తమరికి, జిల్లా స్థాయి అధికారులకు వినతులు ఇవ్వటం జరిగింది. కానీ నేటి వరకు ఒక్క నెల జీతాలు మాత్రమే



చెల్లించారని అన్నారు. ఎన్హెచ్ఎం ఉద్యోగులకు పిఆర్సి విడుదలైన సందర్భంగా ఇవ్వవల్సిన 7 నెలల ఏరియర్స్ సైతం నేటికి కూడా చెల్లించలేదు. కావున ప్రతినెలా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి ఎన్హెహెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా 1వ తేదీన జీతాలు అందే విధంగా తగు చర్యలు తీసుకోవటం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి అవకాశం ఉంటుంది. తక్షణం జీతాలు చెల్లించనిచో సమ్మె తప్పదని అన్నారు.

# 1104 యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**1104 యూనియన్ దేవరకొండ డివిజన్ అధ్యక్షులుగా శ్రీపతి సంజీవరెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్గా వి యాదయ్య , కార్యదర్శిగా తూం జైపాల్ రెడ్డి**



దేవరకొండ మార్చి 21 జనంసాక్షి: దేవరకొండ పట్టణంలో గురువారం జరిగిన విద్యుత్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీపతి సంజీవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా వడ్లకొండ యాదయ్య, కార్యదర్శిగా తూం జైపాల్ రెడ్డి, అదనపు కార్యదర్శిగా సిహెచ్ శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీగా వి కృష్ణ, ట్రెజరరీగా జి వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులందరూ నూతన కార్యవర్గాన్ని శాలువలతో ఘనంగా సన్మానించారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ వెంకన్న మాట్లాడుతూ కార్మికులే నాయకులుగా ఎన్నుకోబడుతున్న ఏకైక యూనియన్ 1104 యూనియన్ మాత్రమే అని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నియమ నిబంధనలు కలిగి, నిరంతరం కార్మిక సమస్య కొరకు పోరాడే ఏకైక యూనియన్ అని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలలో తాము ఎల్లపుడు ముందు ఉంటామని , కార్మికుల సమస్యలే తమ సమస్యగా భావించి పరిష్కరించే విధంగా చొరవ చూపుతామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి ఇంతటి గొప్ప అవకాశాన్ని ఇచ్చిన జిల్లా యూనియన్ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్మికుల సమస్యలపై పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ వెంకన్న, జిల్లా కార్యదర్శి ఎన్ వెంకటయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కే మణిపాల్, మాజీ జిల్లా అధ్యక్షులు డి గోపాల్, జిల్లా సలహాదారులు ఎం రామిరెడ్డి, దేవరకొండ డివిజన్లో ఉన్న అన్ని సబ్ డివిజన్ల కార్మికులు,ఉద్యోగులు సభ్యులందరూ పాల్గొన్నారు.

## కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ ప్రకటించకపోవడం బాధాకరం

**బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్**



మర్రిగూడ, మార్చి 21, జనంసాక్షి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక కార్పొరేషన్ల చైర్మన్ లను ప్రకటించి కల్లుగీత కార్పోరేషన్ ప్రకటించకపోవడంతో చాలా బాధాకరమని టిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో 45 లక్షల జనాభా ఉన్న గౌడ కులస్తుల్లో వృత్తిదారులు పెద్ద సంఖ్యలో ఉన్నారు, ఎక్కడ ఒకచోట ప్రతి రోజు తాటి చెట్టు పై పడి చనిపోతూ ఉన్నారు, ఇటీవల ఒకేరోజు ముగ్గురు వృత్తిదారులు మరణించడంతో వారికి తాత్కాలిక ఆర్థిక సాయాన్ని అందలేకపోయారు, దురుదుష్టశాత్తు కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ లేకపోవడంతో మా వృత్తికి అన్యాయం జరుగుతుంది అంటూ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు, గత ప్రభుత్వం కళ్ళు వృత్తి దారులు తాటి చెట్టు పై పడి మరణించిన తాత్కాలిక ఆర్థిక సాయం 15 వేల నుండి 25 వేల వరకు దిన దిశ కర్మ లోపే అందజేసేవారు అదేవిధంగా 5 లక్షల ఎక్స్గ్రేషియా గత ప్రభుత్వం ఇచ్చేది, నేటి ప్రభుత్వం గత ప్రభుత్వాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ ను కేటాయించాలని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.



## కుష్టు వ్యాధిని స్వల్ప కాలిక చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు

**-డిపీఎంవో సురేష్ బాబు**

హుజూర్ నగర్, మార్చి 21 (జనంసాక్షి):
కుష్టు వ్యాధిని పూర్తిగా నివారించడానికి వైద్య ఆరోగ్యశాఖ ఈనెల 11 నుండి 24 వరకు సర్వే నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ పారామెడికల్ అధికారి మాతంగి సురేష్ బాబు తెలిపారు. గురువారం హుజూర్ నగర్ లో కుష్టు వ్యాధి సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఆశా కార్యకర్తలు 20 ఇళ్లను దర్శించి చర్మం మొద్దుబారటం, రాగి రంగు ఆకారంలో స్పర్శ లేని మచ్చలను గుర్తించి పరీక్షల అనంతరం బహుళ ఔషధ చికిత్స ద్వారా మందులు అందించనున్నామని కుష్టు వ్యాధి స్వల్ప కాలంలో పూర్తిగా నయం చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరాల రామకృష్ణ, ఆశా ఇందిరా తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి జరిగితే ఎవరిని ఉపేక్షించం

వలిగొండ మార్చి 21 (జనంసాక్షి):
అవినీతి జరిగితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మత్స్య పారిశ్రామిక సహకార అసిస్టెంట్ డైరెక్టర్ రాజారాం అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు అవినీతి చేసినట్లు సంఘం సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు పై గ్రామ పరిధిలోని మత్స్య సహకార సంఘం భవన ఆవరణలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్షుని పై వచ్చిన ఆరోపణల పైన విచారణ నిర్వహిస్తామని, సంఘము యొక్క లావాదేవీల పుస్తకాలను స్వాధీనపరచుకొని పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని, విచారణలో అవినీతి జరిగినట్లు రుజువైతే అవినీతి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి నెల సంఘం సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అలా జరిగితే అవినీతికి ఆస్కారం ఉండదని ఆయన అన్నారు. విచారణ సందర్భంగా సంఘం సభ్యులు గత పది సంవత్సరాల నుండి సంఘంలో ఎలాంటి లావాదేవీలు చూపించలేదని, సంఘం మాత్రం లక్షల్లో అప్పులు ఉన్నట్లు చూయిస్తూ అవినీతి చేస్తున్నట్లు వివరించారని ఆయన తెలిపారు. విచారణ జరుగుతున్న సమయంలో సంఘం అధ్యక్షులు మరియు సంఘం సభ్యులకు మధ్యన వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ నర్సింగరావు, రవి నాయక్, సూరబోయిన దయాకర్, బత్తెపు శేఖర్, కలువల లింగస్వామి, నిమ్మల శేఖర్, గుర్రాల రాములు, చెవ్వ మధు, మారబోయిన పరుశురాం, మారబోయిన అంజయ్య, మారబోయిన జనార్ధన్, చెవ్వ పవన్, నిమ్మల ప్రసాద్, చెవ్వ నాగరాజు, ఇట్టబోయిన మల్లేష్, నిమ్మల నవీన్, ముదిరాజు కుల సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కడునిరుపేదల ఆకలిని తీర్చాలన్న సంకల్పం ఎంతో గొప్పది

**-ఆర్డీఓ శ్రీనివాసులు**



హుజూర్ నగర్, మార్చి 21 (జనంసాక్షి):
కడునిరుపేదల ఆకలిని తీర్చాలన్న సంకల్పం ఎంతో గొప్పదని హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు అన్నారు. నిత్యం సమాజంలో ఆకలితో అలమటిస్తున్న నిరుపేదల ఆకలిని తీర్చాలన్న మంచి సంకల్పంతో, సహాయం చేయాలన్న ఆలోచనతో ముందుకు వచ్చి హుజూర్ నగర్ పట్టణంలో ఎండీ ముఖీధ్ అయాన్ అధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పక్కన ఎంఏ స్ప్రెడింగ్ స్మైల్స్ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గురువారం ఆర్ డి ఓ శ్రీనివాసు లు చేతుల మీదుగా కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ఉండి సహాయ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కేంద్రం నిర్వాహకులు ముఖీద్ ఆయాన్ మాట్లాడుతూ ఈ కేంద్రం వద్ద మీకు ఉపయోగపడే వస్తువులను తీసుకెళ్లండి ఉపయోగం లేని వస్తువులను ఇక్కడ పెట్టి వెళ్ళండి (మిగిలిపోయిన భోజనం, పండ్లు, కూరగాయలు, కోడిగుడ్లు, పాలు, బేకరీ ఐటమ్స్, చెప్పులు, బట్టలు, వాటర్ బాటిల్స్, దుప్పట్లు ఇతరత్రా.) అన్నారు. ఫోన్: 8639331173, 8341135893 నెంబర్లను సంప్రదించ వచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగర్జునరెడ్డి, ఎఎస్ఐ బలరాంరెడ్డి, నిర్వాహకులు చొప్పరి ఎర్రయ్య, షేక్. అయూబ్, ఎండి షారుక్ ఖాన్, ఇమ్రాన్, సమీర్, జలేందర్, సలీం లు పాల్గొన్నారు.

## ఐడీఏ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ పెద్దిరెడ్డి మహేష్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ పెద్దిరెడ్డి మహేష్ 2024-25 సంవత్సరానికి గాను ఎన్నికయ్యారు. గురువారం త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన సమావేశంలో డాక్టర్ మహేష్ తో పాటు కార్యదర్శిగా డాక్టర్ చిప్పలపల్లి అరుణ్ కుమార్, కోశాధికారిగా డాక్టర్ దేవరశెట్టి దినేష్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ ఐడిఏ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ నాగుబండి కిరణ్ కుమార్ హాజరై ఎన్నికైన కార్యవర్గంచే ప్రమాణస్వీకారం చేయించారు. ప్రధాన వక్తగా దేవరకొండకు చెందిన డాక్టర్ శివ సంతోష్ ప్రసంగించారు.కార్యక్రమంలో పలువురు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

**ప్రెసిడెంట్ గా మారం సతీష్,జనరల్ సెక్రెటరీగా గొంది మురళీమోహన్**



దమ్మపేట మార్చి 21 (జనం సాక్షి):
దమ్మపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కోర్టు నందు న్యాయవాదుల సంఘం ఎన్నికలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గా మారం సతీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో ఈయన సత్తుపల్లి బార్ కౌన్సిల్లో ప్రెసిడెంట్ గా,వైస్ ప్రెసిడెంట్ గా విధులు నిర్వర్తించిన అనుభవం కలదు.దమ్మపేట బార్ కౌన్సిల్లో వైస్ ప్రెసిడెంట్ గా ముప్పిడి శ్యాంసుధాకర్, జనరల్ సెక్రటరీగా గొంది మురళీమోహన్, సెక్రటరీగా లక్కినేని నరేంద్రబాబు,కోశాధికారిగా తమ బాలరాజు,లైబ్రరీ సెక్రటరీగా తుమ్మ రాంబాబు,స్పోర్ట్స్ సెక్రటరీగా షేక్ దర్గావలి,లేడీస్ రిప్రజెంటివ్ గా టీ అరుణకుమారి,ఈసీ1 కర్నాటి సంజయ్,ఈసీ 2 జి అప్పారావు లను ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల పట్ల సీనియర్ న్యాయవాదులు ఉడతనేని శ్రీనివాసరావు,మడుపు వెంకటరమణ,శ్రీనివాస్ రెడ్డి పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేసినారు.

## 23న రామాయణ ప్రవచనం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ఈనెల 23న జిల్లా కేంద్రంలోని భగవద్గీత మందిరంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వోలేటి రవి కుమారాచార్యచే శ్రీమద్రామాయణ వైభవం అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనం ఏర్పాటు చేయబడిందని భగవద్గీతా మందిరం కార్యదర్శి మొరిశెట్టి రామ్మూర్తి గురువారం ప్రకటనలో తెలిపారు.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామాయణ ప్రవచనాన్ని విని తరించాలని కోరారు.

## అటవీశాఖ అధికారులకు నెమలి అప్పగింత

### మానవత్వం చాటుకున్న నిమ్మారెడ్డి సోదరులు



ఆత్మకూర్ (ఎం) మార్చి 21 (జనంసాక్షి): పల్లెర్ల గ్రామంలో నిమ్మరెడ్డి సోదరులు నిమ్మరెడ్డి నర్సిరెడ్డి నిమ్మరెడ్డి నరేందర్ రెడ్డి వారి బావి దగ్గర పొలంలో నీళ్లలో మునిగి కనిపించిన జాతీయ పక్షి నెమలి వారు చూసి నీళ్ల నుండి బయటకు తీసి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.అటవీశాఖ అధికారులకు నెమలిని అప్పగించి మానవత్వాన్ని చాటుకున్నారు. నిమ్మరెడ్డి సోదరులను ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఎల్లేష్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు గ్రామ యువకులు మంగ శ్రీనివాస్ మంటిపెల్లి మచ్చగిరి సున్నోజు సతీష్ గుర్రం మల్లేష్ మేడి శ్రీనివాస్ దండు సురేష్ బోలుగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధులను అరికట్టాలి

### -సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్



హుజూర్ నగర్, మార్చి 21 (జనంసాక్షి) : సీజనల్ వ్యాధుల నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రెండు, మూడు నెలల నుండి విష జ్వరాలు, కీళ్ల నొప్పులు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వ వైద్య అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న డాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆయా గ్రామాలలో హెల్త్ క్యాంపులు పెట్టి గ్రామాలలో విస్తరిస్తున్న విష జ్వరాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్య సిబ్బంది మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చిన సందర్భంగా శాలువాలు కప్పి హడావుడి చేస్తారు తప్ప గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు వారికి ఏమాత్రం పట్టినట్టుగా ఉంటున్నారని విమర్శించారు. ప్రజల ఆరోగ్యం పట్ల డాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు, గ్రామాలలో విస్తరించిన జ్వరాలకు అదుపు చేసేందుకు ఏదో ఒక గ్రామంలో హెల్త్ క్యాంప్ పెట్టి ఆ గ్రామంలో చెకప్ కోసం బ్లడ్ తీసుకొని పోవటమే తప్ప తిరిగి రోగుల వద్దకు రిపోర్టులు మాత్రం చేరే పరిస్థితి లేదన్నారు. డాక్టర్లు అనుసరిస్తున్న నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వ హాస్పిటల్ మీద నమ్మకం పోయిందన్నారు. ప్రజలు ప్రైవేటు హాస్పటల్లో చూయించుకోలేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యానికి డబ్బులు లేక కొన్ని చోట్ల ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రతి గ్రామంలో రెండు, మూడు రోజులు హెల్త్ క్యాంప్ పెట్టి విష జ్వరాలను, కీళ్ల నొప్పులను అరికట్టే ప్రయత్నం చేసి ప్రజలను ఆదుకోవాలని కోరారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చందాల. బిక్షం, మేగడ.రాములు, సిద్దిల. వెంకటయ్య, కాలవ. వెంకటేశ్వర్లు, అన్నపునేని. మాధవరావు, బండి .గోపి, కోటేశ్వరావు, అనంతుల .వెంకట్ నారాయణ, సైదులు, రాములు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ పక్షం కార్యక్రమం




మర్రిగూడ, మార్చి 21, జనం సాక్షి: మర్రిగూడ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా సూపర్వైజర్ యశోద తల్లులు. గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు రోజు తీసుకునే ఆహారంలో పోషక విలువలు లేకపోవడం వలన రక్తహీనతకు గురి అవుతున్నారు, ఆహారం లో చిరుధాన్యలు, ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు అన్నప్రాసన మరియు అక్షరాబ్యాసం చేయించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రమాదేవి ,విమలదేవి ,లక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ అటవి దినోత్సవం

**- ప్రాణవాయువు ఇచ్చే అడవులను కాపాడుకోవటం మన బాధ్యత**

**- మానవాళికి అడవులే గొప్ప సంపద**

**- ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటండి పర్యావరణాన్ని కాపాడండి**





మణుగూరు, మార్చి 21 (జనంసాక్షి): ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మణుగూరు పట్టణంలో అటవి శాఖ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ,ప్రదర్శన నిర్వహించారు.
నేడు ప్రపంచ అటవీ దినోత్సవం నేపథ్యంలో ఎఫ్ డీ ఓ మాట్లాడుతూ..అడవులే మనకు రక్షణ, అడవులే మనకు సంపద, ప్రాణ వాయువు ఇచ్చి మన ఊపిరి నిలిపే అడవులకు మనమిచ్చే బహుమతి వాటిని కాపాడుకోవడమే ప్రకృతి మనకిచ్చిన గొప్ప వరం అడవులు వీలైతే ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటే ప్రయత్నం చేయాలని అన్నారు.

రేంజర్ ద్వాలియ మాట్లాడుతూ... నవంబర్ 28 న యునెస్కో వారిచే తీర్మానించబడిన ప్రపంచ అటవి దినోత్సవాన్ని 2013 మార్చి 21న తొలిసారిగా నిర్వహించబడింది. ముందు తరాల వారికి అడవులు ప్రాముఖ్యత ప్రయోజనాలు తెలియజేయడం కోసం నేడు అడవి దినోత్సవం జరుపుకుంటున్నాము. మనం ప్రకృతిని నాశనం చేస్తే మన నాశనం మనమే చేసుకున్నట్లే నని, మనిషికి మొక్కలకి చాలా దగ్గర సంబంధం ఏర్పడింది. గతంలో ఇప్పుడు ఎంతో పురాతన వైద్యమైన ఆయుర్వేదం ఏదో ఒక మొక్క నుంచి మానవుల రోగాలు నయం చేస్తోంది. అడవుల వలన వర్షాలు పడి పంటలు పండటమే కాదు మానవుల ఆరోగ్యంతో పాటు ఎన్నో జీవరాసులు మేలు జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ద్వాలియ ఎఫ్ఆర్ఓ, లక్ష్మయ్య ఎఫ్ఎస్ఓ, శైలజ, ముజీహుద్దిన్, రామచంద్రయ్య ,రవి ,రాజు, శ్యామ్, సంధ్య, శాంతి, సరస్వతి, కృష్ణ లీల, లక్ష్మీపతి, ప్రశాంత్, వెంకటేశ్వర్లు ,మురళి తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఉక్కుపాదం మోపుతున్న ఎక్సైజ్ శాఖ

### -ఎక్సైజ్ దాడులు సారాయి స్వాధీనం పలువురు అరెస్ట్

హుజూర్ నగర్, మార్చి 21 (జనంసాక్షి): హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఎక్సయిజ్ సిబ్బంది నిర్వహించిన దాడులలో రెండు ద్విచక్ర వాహనాలతో పాటు సారా స్వాధీనం చేసుకొని పలువురిని అరెస్ట్ చేయడం జరిగిందని హుజూర్ నగర్ ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. కొత్త తండాకు చెందిన బాణోత్ బాలా నుండి 10 లీటర్ల సారాతో పాటు, హీరో హొండా గ్లామర్ బండి ని సీజ్ చేయడం జరిగింది. గరిడేపల్లి మండలం మంగాపురం తండాకు చెందిన ధరవత్ సఖ్య సారా తరలిస్తుండగా అతని నుండి 6 లీటర్ల సారాతో పాటు, అతని హొండా డ్రీమ్ నియో బైక్ ని సీజ్ చేసి అతని పై కేస్ నమోదు చేయడమైనది. సుల్తానాపూర్ తండాకి చెందిన అజ్మీరా హుస్సేన్ ఇంటి నుండి 5 లీటర్ల సారాతో పాటు, 400 లీటర్ల బెల్లం వాష్ ను స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తి పై కేస్ నమోదు చేయడమైనది. మట్టంపల్లి మండల కేంద్రంలో సారా విక్రయాలు చేస్తున్న బానోతు జ్యోతి ఇంటి నుండి 6 లీటర్ల సారా సీజ్ చేసి ఆమె పై కేస్ నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు జగన్మోహన్ రెడ్డి, గోవర్ధన్, ఎక్సైజ్ సిబ్బంది ధనుంజయ్, నరేష్, రవి, నాగరాజు పాల్గొన్నారు.



## భువనగిరి పార్లమెంట్ సీటు బీసీలకే కేటాయించాలి



వలిగొండ మార్చి21 జనంసాక్షి యాదాద్రి భువనగిరి పార్లమెంట్ టికెట్ బీసీలకే కేటాయించాలని వలిగొండ మండల బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బీసీలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో బీసీల ఓట్లు అత్యధికంగా కలిగి ఉన్నరుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్లు మావి సీట్లు మీవ అని ప్రశ్నించారు బీసీలకు టికెట్ ఇవ్వకుంటే బీసీల సత్తా ఏమిటో చూపిస్తామని అన్నారు.

## చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): వివిధ పనుల నిమిత్తం సూర్యాపేట పట్టణానికి వచ్చే ప్రజలు పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండి మీలా మహదేవ్ అన్నారు. సుధాకర్ పీవీసీ ఆర్థిక సహకారంతో సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించి మాట్లా డారు. వేసవిలో ఎండలు తీవ్రంగా ఉంటున్నందున బాటసారులు ఈ చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.సుధాకర్ పీవీసీ కంపెనీ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తమ వంతుగా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శాలివాహన చక్రవర్తి జయంతి కార్యక్రమాన్ని
# విజయవంతం చేయండి ఏరుకొండ రాము



కొండమల్లేపల్లి మార్చి 21 జనంసాక్షి : శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకను శుక్రవారం ఉదయం 9 గంటలకు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుమ్మరి శాలివాహన సంఘం కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము పిలుపునిచ్చారు యుద్ధ ప్రక్రియలో తిరుగులేని విజయాన్ని సాధించిన ప్రధమంధ్ర మహాపాలకుడు నవీన శక సృష్టికారుడు శాలివాహన చక్రవర్తి అని, శాలివాహన చక్రవర్తిని పొగడారు అటువంటి మహా నాయకుడి జయంతి వేడుకను కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం వరంగా భావిస్తున్నామని అన్నారు మండల పరిధిలోని కుమ్మరి సంఘం నాయకులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు హైదరాబాద్ రోడ్డులోని పశువుల సంత పక్కన ఉన్నటువంటి కుమ్మరి శాలివాహన సంఘ భవన స్థలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించబడునని ఆయన పేర్కొన్నారు

## నక్కల గండి డిండి ఎత్తిపోతల పెండ్లిపాకల
# ప్రాజెక్టులు త్వరలోనే పూర్తి చేస్తాం : ఎమ్మెల్యే బాలు నాయక్

కొండమల్లేపల్లి మార్చి 21 జనంసాక్షి :



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మన కార్యాలయం మనందరి కార్యాలయంలో గురువారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు కాంగ్రెస్ పార్టీలో కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు కోడిదాల వెంకటయ్య, వస్కుల శ్రీను, ముత్తోజు జయశంకర్, తోటపల్లి కిరణ్, గుడి తండా కు చెందిన పెల్లి పాకల ప్రాజెక్టు మత్స్యశాఖ చైర్మన్ శక్రు నాయక్, మత్స్యశాఖ మాజీ చైర్మన్ బాలు నాయక్ లతోపాటు సుమారు 50 మంది మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న నక్కలగండి ప్రాజెక్టు, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు, పెల్లి పాకల రిజర్వాయర్ రానున్న రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగిందని నల్గొండ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి లక్ష ఓట్ల మెజార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ సరైన గుర్తింపు ఉంటుందని కొత్త పాత అని తేడా లేకుండా అందరూ కలిసి పనిచేయాలని కొండమల్లేపల్లి మండలం నుండి పార్లమెంట్ ఎన్నికల్లో సుమారు 20వేల భారీ మెజార్టీ ఇవ్వాలన్నారు కొండమల్లేపల్లి మండలాన్ని త్వరలో మోడల్ సిటీగా తీర్చిదిద్దామని ఎన్నికల కోడ్ పూర్తి అయిన తర్వాత పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేద్దామన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి, జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, ఎంపిటిసి జగన్ నాయక్, మాడుగుల యాదగిరి, గంధం సురేష్, ఏరుకొండ రాము, మంగ్యా నాయక్, చందా ధనుంజయ, చుందూరు వెంకటేశ్వర్లు, లాలూ నాయక్, మధు నాయక్, గుమ్మడవెల్లి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోతే పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు..

బూర్గంపహాడ్ మార్చి 21 (జనంసాక్షి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధి మోతే పట్టినగర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వై వీర్రాజు అధ్యక్షతన పాఠశాల వార్షిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్థల దాత స్వర్గీయ గుదే సీతారామయ్య వారసులను పాఠశాల తరపున ఉపాధ్యాయ బృందం సన్మానించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో ఆట పాటలతో అలరించారు. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ముఖ్యమని, విద్యార్థుల్లో శారీరక మానసిక, వికాసానికి తోడ్పడతాయని, పాఠశాలలో వీటికి పెద్దపీట వేస్తున్న ప్రధానోపాధ్యాయులు వై.వీర్రాజు, ఉపాధ్యాయుడు టి.రమేష్ కృషి పట్ల వీక్షించిన గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహించడానికి ఆర్థికంగా సహాయం చేసిన పలువురు దాతలకు ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ ఎస్ ఎం సి చైర్మన్ సుభద్ర, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఉదయలక్ష్మి, గ్రామపంచాయతీ సెక్రటరీ ఉపేందర్, సీతయ్య, నాగేశ్వరరావు, నరసింహారావు, శ్రీలత, రంగారావు, సంధ్యారాణి, సావిత్రి, విద్యార్థుల తల్లిదండ్రుల పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కవి కొత్తపల్లి కృష్ణా రావుకు సత్కారం



ఖమ్మం ఆర్సి,మార్చి21(జనంసాక్షి)

అంతర్జాతీయ కవితా దినోత్సవం సందర్భంగా డాక్టర్ పట్టాభి కళా పీఠం, డా. రామ సుబ్బయ్య ఫౌండేషన్ సంయుక్త నిర్వహణ లో ఆంధ్ర ప్రదేశ్ లోగుంటూరు లో జాతీయ స్థాయిలో కవి సమ్మేళనం నిర్వహించారు.డాక్టర్ తూములూరి రాజేంద్ర ప్రసాద్ గారు, ( పట్టాభి కళా పీఠం అధ్యక్షులు)పొత్తూరి సుబ్బారావు జర్నలిస్ట్, కవి, కార్టూనిస్ట్ బండికల్లు జమదగ్ని ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరిగింది.ఖమ్మం పట్టణానికి చెందిన కవి కొత్తపల్లి కృష్ణా రావు ఈ సందర్భం గా "" తెలుగు తల్లి కన్నీరు తుడుద్దాం.. రండి.." అన్న కవితని వినిపించి సత్కారము అందుకోవడం జరిగింది.

## డీఎస్సీ ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ దరఖాస్తుకు
## ఈనెల 26 చివరి రోజు

నల్లగొండ బ్యూరో, మార్చ్ 22,(జనం సాక్షి)

షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నల్గొండ, యాదాద్రి-భువనగిరి, జిల్లాలకు చెందిన ఎస్సి అభ్యర్థులకు రెండు నెలల ఉచిత డీఎస్సీ శిక్షణ తో పాటు వసతి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నల్లగొండ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎల్. శ్రీనివాస్ తెలిపారు

అర్హులైన ఎస్సీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు

నల్లగొండ ,యాదాద్రి - భువనగిరి జిల్లాలకు సంబంధించి 100 మంది అభ్యర్థులను టి.టి.సి లేదా బి .ఇడి తో పాటు టెట్ లో అర్హత సాధించిన వారికి మెరిట్ ఆధారంగా 100 మందిని ఎంపిక చేసి వారికి రెండు నెలల పాటు ఉచిత వసతి తో పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు

నల్గొండ, యాదాద్రి- భువనగిరి జిల్లాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు

1. అభ్యర్థుల వార్షిక ఆదాయం 3 లక్షల కు మించి ఉండరాదు
2. ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నవారు
3. ఇంతకు మునుపు ప్రభుత్వం అందించిన ఉచిత శిక్షణ పొందిన వారు
4. ప్రస్తుతం ఇతర ఉచిత శిక్షణ పొందుతున్న వారు

ఈ ప్రోగ్రాం కు అర్హులు కారని పేర్కొన్నారు

శిక్షణ ఏప్రిల్ 3 ,2024 నుంచి మొదలై జూన్ 02, 2024 న ముగుస్తుందని తెలిపారు. అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులు

ఈ నెల 26 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వెబ్సైట్ http://.tsscstudycircle.co.in నందు అప్లై చేసుకోవాల్సిందిగా తెలిపారు.వివరాల కొరకు నంబర్స్ ను సంప్రదించాలని అన్నారు.

8465035932,
9603167257,
9010895239.

# కూలీలకు 200 రోజులు
# ఉపాధి హామీ పనులు కల్పించాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

పెన్ పహాడ్, మార్చి 21 (జనంసాక్షి) :

జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు ఉన్నందున పనులు లేక వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు, గురువారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగర్ జలాలు రాకపోవడం, ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు రాకపోవడంతో అక్కడక్కడ బోర్లు, బావులు ఉన్న దగ్గరే వరి పంటను సాగు చేశారని అన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులు లేకపోవడంతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పని కల్పించి కూలీలను ఆదుకోవాలని కోరారు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వం వెంటనే సాగర్ జలాల ద్వారా నీటిని విడుదల చేసి లిఫ్టుల ద్వారా చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. దూపహాడ్ గ్రామంలో బిపిఎం లేకపోవడంతో లింగాల గ్రామానికి వెళ్లి ఉపాధి వేతనాలను కూలీలు తీసుకుంటున్నారని ప్రభుత్వం వెంటనే దూపహాడ్ గ్రామానికి ప్రత్యేకంగా బిపిఎం ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, ఉపాధి కూలీలు మంజుల, నీలిమ, కవిత, ఉపేంద్ర, వెంకన్న, మల్లయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు...





## శ్రీ చైతన్య పాఠశాల లో బ్లాక్ అండ్ వైట్ డే సెలబ్రేషన్స్

ఖమ్మం టౌన్,మార్చి21(జనంసాక్షి)
శ్రీ చైతన్య పాఠశాల లో బ్లాక్ అండ్ వైట్ డే సెలబ్రేషన్స్ ఎంతో ఘనంగా నిర్వహించారు .ఈ సెలబ్రేషన్లో ప్రీ ప్రైమరీ పిల్లలకు బ్లాక్ అండ్ వైట్ కలర్ పై అవగాహన వచ్చే విధంగా వారికి వివిధ రకాల వస్తువులను పిల్లలకి చూపించారు. ఉపాధ్యాయులందరూ చక్కగా నలుపు తెలుపుల గురించి వివరించారు. ప్రీ ప్రైమరీ పిల్లలు చక్కగా నలుపు తెలుపు డ్రెస్సులతో అలంకరించుకొని వచ్చారు. పండ్ల లోను ధాన్యం గింజలలో వివిధ రకాల థింగ్స్ ని తీసుకొచ్చి చూపించారు .ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్య ,ఏజీఎం చేతన్ ,ప్రిన్సిపల్ నీరజ ,ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ప్రైమరీ ఇంచార్జెస్ సుకన్య, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి గీత, హై స్కూల్ డీన్ రామ్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్లో ఎంసెట్ జిల్లా స్థాయి మోడల్ పరీక్ష

బూర్గంపహాడ్ మార్చి 21 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక బ్రిలియంట్ జూనియర్ కళాశాల ఆవరణలో 24వ తేదీన ఉదయం 9గంటలకు జిల్లా స్థాయిలో ఎంసెట్ మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ గురువారం తెలిపారు. గత మూడేళ్లుగా బ్రిలియంట్ కళాశాల రాష్ట్రస్థాయి ర్యాంకులతో టాప్టెన్లో సీట్లు సాధిస్తుందని, మేలో ఎంసెట్ ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు తమ బ్రిలియంట్ కళాశాల ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, మోడల్ పరీక్షలో మొదటి, రెండు ర్యాంకులు సాధించిన వారికి ఉచితంగా ఎంసెట్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మోడల్ పరీక్ష రాసే విద్యార్థులు ఒకరోజు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పూర్తి వివరాలకు 9866283566, 9705137128లను సంప్రదించాలన్నారు.

## అడవులను నాశనం చేస్తే మన ఉనికికే ప్రమాదం

### - ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని

పినపాక, మార్చి 21(జనం సాక్షి): అడవులను ప్రజలు తమ స్వలాభం కోసం నాశనం చేస్తే మన ఉనికిని మనమే ప్రశ్నార్థకం చేసుకున్నట్టని




పినపాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని అవగాహన కల్పించారు. గురువారం ప్రపంచ అటవీ దినోత్సవ సందర్భంగా అడవి శాఖ కార్యాలయం నుండి ఈ బయ్యారం వరకు సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే అడవులను వారసత్వంగా వారికి అందించాల్సిన ఆవశ్యకత మనపైన ఉన్నదన్నారు. తగ్గిపోతున్న అడవులను కాపాడే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి మార్చి 21ని ప్రపంచ అటవీ దినోత్సవంగా ప్రకటించిందన్నారు.సకాలంలో వర్షాలు పడాలన్న వాతావరణంలో కాలుష్యం ఏర్పడకుండా వుండాలన్న వాతావరణ సమతుల్యత కాపాడుకోవాలంటే అడవులే కీలకం అని పిలుపునిచ్చారు. అడవులతోనే మానవుల మనుగడ అని అందరికి తెలిసినా అడవుల రక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పర్యావరణ సమస్యలు ఉత్పనం అవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరు విధిగా ఇంటి ముందు సైతం రెండు మొక్కలు నాటాలని, నాటడమే గాక సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అరుణ, అటవి శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ..

### - మాజీ ఎం ఎల్ ఎ రేగా, జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత..

బూర్గంపహాడ్ మార్చి 21 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దుప్పటి రమణ తల్లి భద్రమ్మ ఇటీవల కొన్ని రోజుల



క్రితం అనారోగ్యంతో మరణించడంతో మాజీ ప్రభుత్వ విప్, మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత వారి దశదిన కర్మలకు హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, బాలి శ్రీహరి, మాజీ ఎంపిటిసి వసంత, యారం వెంకట్ రెడ్డి, యక్కంటి నరేష్ రెడ్డి, సానికొమ్ము రామచంద్రారెడ్డి, భూక్య శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇరవెండిలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం..

### - పోషక విలువలతో కూడిన ఆహారంతోనే ఆరోగ్యం..

బూర్గంపహా డ్ మార్చి 21 (జనంసాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం ఇరవెండిలో ఏర్పాటుచేసిన అంగన్వాడీ పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో పోషక విలువలతో కూడిన ఆహారంతోనే ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్వైజర్ సక్కుబాయి అన్నారు. మండల పరిధిలోని ఇరవెండిలోని ఇరవెండి-1 అంగన్వాడీ కేంద్రంలో కొత్తూరు, ఇరవెండి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, బాలింతలు, గర్భిణులు, చిన్నారులతో గురువారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు



సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు సూపర్వైజర్ పౌష్టికాహారం, తీసుకోవాల్సిన ఆహారపదార్థాలు, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా అంగన్వాడీ సెంటర్లలో పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ పాఠశాల హెచ్ఎం స్వామి, ఎన్జీవో మమత, జరీనా, హరిప్రియ, నిహారిక. అంగన్వాడీ టీచర్లు రూపవతి, పుణ్యవతి, లలిత, ఆయాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## కోరిన కోరికలు తీర్చే రణాసురుడు దేవుడు

### -భక్తజన సంద్రముగా ఆలయ ప్రాంగణం

### -పాయం వంశీయులు ప్రత్యేక పూజలు

ఆళ్లపల్లి మార్చి 21 (జనం సాక్షి) కోరిన కోరికలు తీర్చే రణాసూరుడు దేవుడి జాతర భక్తజన సంద్రముగా మారింది .మండల పరిధిలోని నడిమిగూడెం గ్రామపంచాయతీ లో పాయం వంశీయుల ఆరాధ్య దైవం రణాసురుడి జాతర ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.



ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు. పాయం వంశీయులు మాట్లాడుతూ... మహాశక్తి ఆదిశక్తి, రణాసురుడు దర్శించుకుంటే దీర్ఘకాలిక వ్యాధులు, సర్వరోగ నివారిణి, గృహ శాంతి, సంతాన ప్రాప్తి ఆశించిన పనులు జరుగుతాయని తెలిపారు. గురువారం దేవరగట్టు నుండి వన దేవతను పూజారులు గిరిజన సంప్రదాయంతో కొలువు తీర్చారు. ఈ సందర్భంగా గంగా స్నానం ,మండ మెలుగుట కార్యక్రమాలు నిర్వహిస్తారు .అనంతరం భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు .పాయం వంశీయులు ఈ కార్యక్రమంలో నలుమూలల నుండి పాల్గొంటారు.

## సోంపల్లిలో మన ఇసుక వాహనం ప్రారంభించిన తహసిల్దార్ ముజాహిద్..

బూర్గంపహాడ్ మార్చి 21 (జనంసాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గుంప హార్డ్ మండలం సోంపల్లి గ్రామంలో మన ఇసుక వాహనం ద్వారా ఇసుక ఆన్లైన్ బుకింగ్ తో ఇసుక విక్రయాలను తహశీల్దార్ ముజాహిద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం



అమలుచేస్తున్న నూతన ఇసుక పాలసీ విధానం వల్ల ఇసుక ఇక నుంచి చౌకధరకు లభిస్తుందని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా ఇసుక విక్రయాలు నిర్వహించేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా అధునాతన సాఫ్ట్వేర్ను రూపొందించినట్లు తెలిపారు. ప్రస్తుతం సోంపల్లిలో ఇసుక రీచ్ ద్వారా ఇసుక లభ్యమవుతుందని, తొలుత సోంపల్లిలో ఈ ఇసుక రీచ్ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక రీచ్లలో ఇసుక రవాణా చేసేందుకు అవకాశం ఉందన్నారు. నిర్దేశించిన సమయంలో కాకుండా ఇతర సమయాల్లో ఇసుక రవాణా చేసే వీలులేదని, ఇసుక రీచ్ల వద్ద ప్రభుత్వం నుంచి ఉద్యోగులను ఉంచనున్నట్లు తెలిపారు. సాండ్ ట్యాక్స్ విధానంలో ఎక్కడి నుంచైనా ఇసుక తరలించేందుకు ట్రాక్టర్ యజమానులు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇసుక కావాలని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తికి, ట్రాక్టర్ యజమానికి, డ్రైవర్ సెల్కు మెస్సేజ్ చేయడంతో పాటు ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ జీపీఆర్ఎస్ విధానాన్ని అనుసంధానం చేయడం ద్వారా ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ ఎక్కడ ఉందో స్పష్టంగా తెలుసుకునే వీలుంటుందన్నారు. ఇసుక రవాణాకు సంబంధించి చెల్లింపులు ఆన్లైన్ విధానం ద్వారానే జరుగుతాయని, నేరుగా చెల్లింపులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింహారావు, ఎస్ఆర్వో రామ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ హయ్యర్ పెన్షన్ కోసం

## డిమాండ్ నోటీసులు అందుకున్న వారి ఇబ్బందులను పరిష్కరించండి.. - ఆర్టీసీ ఎండి కి మెమోరాండం ద్వారా ఎస్ డబ్ల్యూ ఎఫ్ విజ్ఞప్తి

ఖమ్మం బ్యూరో,మార్చి21(జనంసాక్షి)
తెలంగాణ ఆర్టీసీ కార్మికులు అనేక నెలల ఎదురుచూపులు, ఆందోళనలు, విజ్ఞప్తుల అనంతరం టిఎస్ ఆర్టీసి కార్మికులు / ఉద్యోగులకు కూడ ప్రావిడెంట్ ఫండ్(పిఎఫ్) హయ్యర్ పెన్షన్ కు సంబంధించిన డిమాండు నోటీసులను అందుకోవడం ప్రారంభం అయ్యిందని.ఈ క్రమం కొనసాగేలాగా చూడాలని హయ్యర్ పెన్షన్ డిమాండ్ నోటీసులు అందుకున్న వారి ఇబ్బందులను తొలగించేలా చూడాలని తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ కు ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు,వజ్రాల శ్రీనివాసరావు లు మెమోరాండం ద్వారా విజ్ఞప్తి చేశారు.గురువారం మధ్యాహ్నం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, శ్రీనివాసరావులు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆర్టీసీ కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతూ తమ కుటుంబ అవసరాల కోసం కరోనా సమయంలో ప్రత్యేకంగా ఆర్టీసీ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సిసిఎస్) నుండి ఋణ ధరఖాస్తులు,మెంబర్ షిప్ సీజింగ్(క్లోసింగ్) వంటివి పెట్టుకున్నా డబ్బులు రాని స్థితిలో,భవిష్యనిధి (పి.ఎఫ్) సంస్థ నుండి డబ్బుల ఉపసంహరణ చేయకతప్పని స్థితిలోకి నెట్టబడ్డారని,హయ్యర్ పెన్షన్ కోసం చెల్లించాల్సిన డిమాండు నోటీసులు అందుకున్న వారి కి డిమాండు నోటీసులో చెల్లించాల్సి వచ్చిన మొత్తం వారి ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో నిల్వలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని వీరాంజనేయులు,శ్రీనివాసరావు లు పేర్కొన్నారు.ఆర్టీసీ కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ అకౌంటులో యజమాని వాటాలో సరిపోయినంత నిల్వ వుంటేనే హయ్యర్ ఫెన్షన్ కోసం పి.ఎఫ్ ట్రస్టు చెల్లిస్తుందని,అలా లేనిపక్షంలో కార్మికుడే ఆ డబ్బును జమ చేయాల్సి వుంటుందని అంటున్నారని,దీనివలన కార్మికుడు తప్పని




పరిస్థితిలో ప్రైవేటు అప్పులకు వెళ్ళాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్టీసి ఉద్యోగులు అలా అప్పు పొందడం కూడా చాలా కష్టంగా వుందని వారు పేర్కొన్నారు.ఎపిఎస్ ఆర్టీసి,టిఎస్ ఆర్టీసి కార్మికులు అందరూ కూడా ఒకే ఉమ్మడి ఖాతాలో ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇ.పి.ఎఫ్.ఓ) నందు వున్నారని.ఎపిఎస్ ఆర్టీసిలో ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్న కార్మికులకు వారి ఖాతాలో వున్న మొత్తానికి తోడు ఎంత చెల్లించాల్సి వుంటుందో అంత ఎ.పి.ఎస ఆర్టీసి పి.ఎఫ్ ట్రస్ట్ ఖాతాలో జమ చేయించుకొని,మొత్తం అమౌంటును ఇ.పి.ఎఫ్.ఓ కు పి.ఎఫ్ ట్రస్ట్ ద్వారానే ట్రాన్ఫర్ చేస్తున్నారని తెలుస్తున్నదన్నారు.కావున టి.ఎస్. ఆర్టీసిలో కూడా డిమాండు నోటీసులో చూపించిన మొత్తాలకు సరిపోయనన్ని డబ్బులు నిల్వలేని వారి విషయంలో ఎ.పి.యస్ ఆర్టీసీ లో అనుసరిస్తున్న పద్ధతిని అనుసరించేలా ఉత్తర్వులు ఇప్పించి,కార్మికులకు అన్యాయం జరగకుండా చూడవలసిందిగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, శ్రీనివాసరావు లు ఆర్టీసీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.



# తొమ్మిది నెలల శిక్షణ చాల కీలకమైనది పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం అర్బన్,మార్చి21(జనంసాక్షి)
ట్రైనీ కానిస్టేబుళ్ల వృత్తి నైపుణ్యాన్ని మరింత పెంపొందించేందుకు తొమ్మిది నెలల శిక్షణ చాల కీలకమైనదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.గురువారం పోలీస్ శిక్షణ కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. శిక్షణలో భాగంగా ఫైరింగ్ రేంజ్ నందు సిబ్బందికి ఇస్తున్న ఫైరింగ్ ప్రాక్టీస్ శిక్షణను పోలీస్ కమిషనర్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు మీరంతా సుదీర్ఘ కాలంపాటు సగర్వంగా అందించబోయే సేవలకు శిక్షణ చాల కీలకమైనదని అన్నారు. ఇందుకోసం కావల్సిన శక్తి సామర్థ్యాలను, నిబద్ధతను శిక్షణలో మేము మీకు నేర్పిస్తామని, మీ లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి అంకితభావంతో ముందుకు వెళ్తూ..పోలీసు శాఖకు పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తారని విశ్వసిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపి గణేష్, ఏసీపీ రవి, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, లు తిరుపతి, అప్పలనాయుడు, నాగులమీరా పాల్గొన్నారు.

# బోన్ క్యాన్సర్ కు చికిత్స ఉంది

**ఏ క్యాన్సర్ అయినా ఉపశమనం పొందవచ్చు**
**క్యాన్సర్ స్పెషలిస్ట్, బ్లడ్ డిజార్డర్స్ స్పెషలిస్టు డాక్టర్ హరిష్ కంచర్ల**




ఖమ్మం టౌన్, మార్చి21(జనంసాక్షి)
బోన్ క్యాన్సర్ కు చికిత్స ఉందని, తొలిదశలో నిర్ధారణ చేస్తే క్యాన్సర్లు, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సక్సెస్ రేట్లు 90శాతం మించి ఉంటాయని క్యాన్సర్ స్పెషలిస్ట్ యశోద హాస్పిటల్ సోమాజిగూడ వైద్యులు డాక్టర్ హరిష్ కంచర్ల అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో.. బోన్ క్యాన్సర్‌పై విజయం సాధించిన విజేతలతో క్యాన్సర్ సర్వైవర్స్ సమ్మిట్ నిర్వహించారు. "క్యాన్సం ˉల గురించి అవగాహన కల్పించడానికి, 'క్యాన్సర్‌లు పూర్తిగా నయం కావడమే కాకుండా, విజయవంతం అయిన తర్వాత రోగులు సాధారణ జీవితం కొనసాగించవచ్చు అనే వాస్తవాన్ని నొక్కిచెప్పడానికి క్యాన్సర్ సర్వైవర్స్ మీట్‌ను ఖమ్మంలో నిర్వహించడం జరిగిందన్నారు. చికిత్స తర్వాత మనలాగే పూర్తిగా సాధారణ జీవితాన్ని గడపవచ్చు అన్నారు. పేషెంట్ సర్వైవర్స్ మీట్ క్యాన్సర్ బారిన పడినవారు ముందుకు రావడానికి, వారిని ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీనియర్ క్యాన్సర్ స్పెషలిస్ట్, హెమటాలజిస్ట్ డాక్టర్ హరీష్ అన్నారు.బోన్ క్యాన్సర్ అనేది టీనేజ్ పిల్లలో ఎక్కువగా వస్తుందని, ఎముక మజ్జ, కార్టెక్స్ భాగాన్ని ప్రభావితం చేసే ఒక రకమైన క్యాన్సర్ అని, ఇందులో ఆస్టియోస ర్కోమా, ఎవింగ్స్ సర్కోమా, ఖాండ్రో సర్కోమా అనే రకాలు ఉంటాయన్నారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం వల్ల పూర్తిగా నయం అయ్యే అవకాశాలు గణనీయంగా ఉన్నాయన్నారు. క్యాన్సర్ పరిశోధన చికిత్సలో తాజా పురోగతిని డాక్టర్ హరీష్ వివరించారు. ప్రస్తుత తరుణంలో 2024లో వచ్చే క్యాన్సర్‌లు ఆధునిక కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, బోన్ మ్యారో, ట్రాన్స్‌ప్లాంట్ వంటి అత్యంత అధునాతన చికిత్సలతో నయం చేయవచ్చన్నారు. వాస్తవానికి టార్గెటెడ్ థెరపీలు, ఇమ్యునోథెరపీల ద్వారా ఆరోగ్యకరమైన కణాలను ప్రభావితం చేయకుండా క్యాన్సర్ కణాలను ఎంపికచేసి చంపుతాయని, తద్వారా కొన్ని రకాల క్యాన్సర్‌లకు వ్యతిరేకంగా మరింత విజయం సాధించడంతో పాటు సైడ్ ఎఫెక్ట్స్ తగ్గుతాయన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఎవింగ్స్ సర్కోమాకి ట్రీట్మెంట్ చేయించుకున్న ఖమ్మం నగరానికి చెందిన 8 ఏళ్ల చిన్నారి ఆరోగ్యంగా ఉందన్నారు. పాప విషయంలో ముందుగా చెమోథెరపీ ఇచ్చి సైజ్ తగ్గిన తర్వాత క్యాన్సర్ స్టార్ట్ అయినా బోన్ పార్ట్ కి రేడియేషన్ ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. గత 2 సంవత్సరాలుగా రెగ్యులర్ చెక్ అప్ చేసుకుంటూ ఆరోగ్యంగా వుందని పాప తండ్రి నరసింహరావు పేర్కొన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా ఏ క్యాన్సర్ నుండి అయినా ఉపశమనం పొందవచ్చని డాక్టర్ హరీష్ స్పష్టం చేశారు.

# హెల్మెట్ వాడకంపై ట్రాఫిక్ పోలీసుల అవగాహన

## నెంబర్ ప్లేట్ లేని ఆరు వాహనాలపై కేసులు నమోదు




ఖమ్మం టౌన్,మార్చి21(జనంసాక్షి)
వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ఈరోజు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో %గ్లా% సెంటర్ వద్ద శుక్రవారం ఆయన వాహనదారులకు హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు.హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని అన్నారు.అదేవిధంగా నగరంలో నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న ఆరు ద్విచక్ర వాహనాలపై ఖమ్మం వన్ టౌన్, టూ టౌన్ , త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో 420/511 మరియు %ఎజ% చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. నెంబరు ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించని వాహనాలపై దృష్టి సారించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎస్సై రవి, వెంకన్న, సాగర్ పాల్గొన్నారు.

# వడ్డెబోయిన నరసింహారావు కు రాష్ట్ర చైర్మన్ పదవి ఇవ్వాలని పట్టణ కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి

ఖమ్మంటౌన్,మార్చి21(జనంసాక్షి)
ఖమ్మం జిల్లాలో గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ కార్యకర్త స్థాయి నుంచి నేడు రాష్ట్ర బీసీ సంఘం నాయకుడిగా ఎదిగి స్థానిక ఖమ్మం పట్టణంలో కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకుడు . ఐదు పర్యాయాలు పాతిక సంవత్సరాలు కౌన్సిలర్స్ గా గెలిచి ఖమ్మం పట్టణంలోనే మోడల్ వార్డ్ గా తీర్చిదిద్ది ప్రజల కడుపులో తను తలపెట్టి మాట్లాడే మనసున్న నాయకుడిగా ఎదిగి ఎంతోమందికి సేవ చేశారు ఈ కాలంలో ఎంతోమంది బడా నాయకులు మంత్రులు ఎమ్మెల్యేలు ఇతర పార్టీలకు వెళ్లి తనను కూడా మెప్పించి పార్టీ మారాలని సూచించిన, ప్రలోభాలు పెట్టిన కూడా చెలించకుండా కాంగ్రెస్ పార్టీ జెండానే నమ్ముకుని ఉన్న ఖమ్మం పట్టణంలో ఏకైక నాయకుడు వడ్డెబోయిన నరసింహారావు కనపడతారు అటువంటి నాయకునికి ఎన్నోఒడుదుడుకలు తట్టుకొని రిక్కా బజార్ ప్రాంతంలో కాంగ్రెస్ బలాన్ని వారు నిరూపిస్తూ వచ్చారు అటువంటి మహానుభావునికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ రుణపడి ఉండడం జరగాలి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజులు అయినా కూడా రాష్ట్ర కార్పోరేషన్ల చైర్మన్లను ప్రకటించిన వాటిలో వడ్డె బోయిన నరసింహారావు పేరు లేకపోవడం విడ్డూరంగా ఉంది కావున ఇప్పటికైనా మించిపోయింది లేదు నరసింహారావు లాంటి కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులను పదవులు ఇచ్చి గౌరవించకపోతే కాంగ్రెస్కే నష్టం అవుతుంది అని ప్రజలు కార్యకర్తలు బాధపడుతున్నారు కావున ఇప్పటికైనా మించిపోయింది లేదు ఈ జిల్లా నుండి మంత్రివర్యులుగా ఉన్నటువంటి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆలోచించి వడ్డె బోయిన నరసింహారావు కు అత్యున్నత పదవి ఇచ్చి గౌరవించాలని ఖమ్మం పట్టణ కాంగ్రెస్ శ్రేణులు కోరుకుంటున్నాముక్యాన్సర్ స్క్రీనింగ్, క్యాన్సర్ వ్యాక్సినేషన్ గురించి ప్రజలలో అవగాహన తెప్పించడానికి మీడియా ద్వారానే సాధ్యం అవుతుందని తమవంతు కృషి చేస్తున్నామని, క్యాన్సర్ బారిన పడకుండా ప్రజలని అప్రమత్తం చేయాలని కోరుకుంటున్నామన్నారు. విలేకరుల సమావేశంలో ఖమ్మం యశోద ఆసుపత్రి మేనేజర్ శ్రీనాథ్ పాల్గొన్నారు.

# ఆఫీస్ కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఓటు నమోదు

## విద్యార్థులకు ఆటల పోటీలు




కారేపల్లి, మార్చి21(జనంసాక్షి) :

18 ఎండ్లు నిండిన యువకులు ఓటు హక్కు నమోదుకు ఆఫీస్‌లకు వెళ్ల కుండానే ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకోవచ్చని తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎన్.రాజారామ్‌లు అన్నారు. గురువారం కారేపల్లి కస్తూర్భాగాంధీ బాలికాగురుకుల విద్యాలయంలో ఓటర్ల చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటు ప్రతి పౌరుడి హక్కు అని దాని నమోదు ఆన్‌లైన్‌లో క్షణాలలో చేసుకోవచ్చన్నారు. ఓటు హక్కు నమోదు చేసుకున్న యువఓటర్లు తప్పని సరిగా తమ హక్కును వినియోగించుకోని ప్రజాస్వామ్య విలువను పెంచాలన్నారు.

**కేజీబీవీలో స్పోర్ట్‌మీట్**

ఖమ్మం నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల,ప్రోగ్రాం అధికారి కమర్తపు భానుచందర్ ఆదేశాలతో కారేపల్లి కస్తూర్భా విద్యాలయంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్ మీట్‌ను నిర్వహించారు. ఈ స్పోర్ట్ మీట్‌ను తహసీల్దార్ సంపత్, ఎస్సై ఎన్. రాజారామ్‌లు లు ప్రారంభించారు. ఈసందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జీ.ఝాన్సీసౌజన్య, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య పీడీ సీతా కళ్యాణి, ఎస్‌కె.సుల్తాన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# తుపాకుల యలగొండస్వామికి డీసీసీబీ చైర్మన్ పదవి ఇవ్వాలి

## జిల్లాలో సామాజిక న్యాయం చేయాలి..



ముదిగొండ ,మార్చి20(జనంసాక్షి)

ముదిగొండ సొసైటీ చైర్మన్ గా మండలంలో రైతులకు సేవలందిస్తూ పలువురు మన్నలను అందుతూన్న యలగొండ స్వామి గతంలో ముత్తారం సర్పంచ్ గా గ్రామంలో అభివృద్ధి తో పాటు పలువురికి ఆర్థిక సహాయ సహకారాలు అందజేసి గ్రామంలో మంచి గుర్తింపు పొందిన యలగొండ స్వామి డిసిసిబి చైర్మన్ పదవిని దక్కించుకునే అవకాశం ఉంది. .తుపాకుల యలగొండ స్వామికి డిసిసిబి చైర్మన్ పదవిని ఇవ్వాలని కోరుకుంటున్న ముదిగొండ మండల ప్రజలతోపాటు జిల్లాలో పలువురు ముఖ్య నాయకులు,డీసీసీబీ చైర్మన్ పదవి బీసీ బిడ్డ తుపాకులకే ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జనాభాలో 60శాతంగా ఉన్న బీసీలకు కాంగ్రెస్ పాలక వర్గంలో ప్రాధాన్యం ఇవ్వాలని, డీసీసీబీ చైర్మన్ పదవికి అన్ని అర్హతలు కలిగి ఉండడంతో ఆయనకే ఇవ్వాలని, ఇప్పటికే జిల్లాలో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి ముఖ్యమైన పదవులు దక్కడంతో బీసీలకు అన్యాయం జరుగుతుందని,సామాజిక న్యామం జరగాలంటే,అన్ని అర్హతలు కలిగి,వివాదాస్పదుడిగా జిల్లాలో మంచి పేరున్న యలగొండస్వామికి, డీసీసీబీ చైర్మన్ పదవిని కట్టబెట్టటంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు చొరవ తీసికొని,బిసిలకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.




## కారేపల్లిలో ఘనంగా ఠాను నాయక్ వర్ధంతి

## భూస్వాముల దోపిడిని ఎదురించిన ధీశాలి

కారేపల్లి, మార్చి21(జనంసాక్షి) : బంజారా జాతి మహానీయుడు జాటోత్ ఠాను నాయక్ వర్ధంతి వేడుకను కారేపల్లి మండల కేంద్రంలోని బంజారా కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఠాను నాయక్ 74వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బంజారా నాయకులు మాట్లాడుతూ రజాకార్ల అండ చూసుకోని భూస్వాములు లంబాడీ గిరిజనులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ కూలీ డబ్బులు ఎగవేసి దౌర్జాన్యాలు, ఆరాచాలు చేయటంపై ఠానునాయక్ కన్నెర చేశారన్నారు. భూస్వాముల దోపిడిని ఎదురించిన ధీశాలి అని అన్నారు. దున్నేవానికే భూమి కావాలంటూ ఠానునాయక్ నాయకత్వం పోరాటాలు సాగాయాని గుర్తుచేశారు. లంబాడ జాతి కోసం ఠాను నాయక్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక (లైవ్) జిల్లా ఇన్చార్జి బాలునాయక్, ఎల్ఎస్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా రాంకోటి రాథోడ్, బంజారా నాయకులు బాణోత్ రాములునాయక్, ధరావత్ రాంజీ నాయక్, మూడ్ చిన్నమల్లు నాయక్, గుగులోత్ పంతుల నాయక్, బానోత్ శంకర్ నాయక్, ఆంగోత్ కుమార్ నాయక్, ప్రేమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ గూటికి బీఆర్ఎస్ సోసైటీ డైరక్టర్

కారేపల్లి, మార్చి21(జనంసాక్షి):

కారేపల్లి సోసైటీ డైరక్టర్ పోతురాజు రమేష్ గురువారం కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ సమక్ష్యంలో కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. బాజుమల్లాయిగూడెంకు చెందిన పోతురాజు రమేష్ బీఆర్ఎస్ నుండి సోసైటీ డైరక్టర్‌గా గెలిచారు. మారిన రాజకీయ పరిస్థితులలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్త శ్రమకు గుర్తింపు ఇస్తుందన్నారు. కలిసి కట్టుగా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించుకుందా మన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డైరక్టర్ కోలేటి రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయకులు బానోత్ రాంమ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 24 న కారేపల్లిలో శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం

కారేపల్లి, మార్చి21(జనంసాక్షి) :

దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని కారేపల్లి సంత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 24న స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహాణాధికారులు తెలిపారు. 24వ తేదిన వేదపండితుల సమక్షంలో ఉదయం విష్యక్సేన పూజ, పుణ్యాహవాచనము, ఋత్విగ్వరణము, రక్షాబంధనపూజ, ద్వారతోరణపూజ, అరగింపు, తీర్ధప్రసాద వినియోగము జరుగుతుందని తెలిపారు మధ్యాహ్నం స్వామివారి కళ్యాణ వేడుక నిర్వహిస్తామన్నారు. సాయంత్రం శ్రీలక్ష్మిపద్మావతి సహిత వేంకటేశ్వరస్వామివార్ల ఊరేగింపు కనులపండువగా జరగబోతుందని భక్తులు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు.



## కోఆపరేటివ్ ఛైర్మన్ పదవికి భాస్కర రెడ్డి రాజీనామా

నిజామాబాద్,మార్చి21

నిజామాబాద్ జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్, డైరెక్టర్ పదవికి పోచారం భాస్కర్ రెడ్డి రాజీనామా చేశారు. తక్షణమే తన రాజీనామాను ఆమోదించాలని కో ఆపరేటివ్ విభాగం కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు కో ఆపరేటివ్ శాఖ కమిషనర్ కు తన రాజీనామా లేఖ పంపించారు. తనను నమ్మి డీసీసీబీ బ్యాంక్ చైర్మెన్‌గా బాధ్యతలు అప్పగించిన కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. పదవులు వస్తుంటాయి, పోతుంటాయి నాకు పార్టీ కంటే పదవి గొప్పది కాదని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నామినేటెడ్ పోస్టులను రద్దు చేసింది. కార్పొరేషన్ పదవులను సైతం సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ రద్దు చేసింది. ఇటీవల 37 కార్పొరేషన్లకు హడావుడిగా చైర్మన్లకు సైతం నియమించింది. అయితే బీఆర్ఎస్ శ్రేణులకు సంబంధించిన మరికొందరు ఒక్కొక్కరుగా రాజీనామా చేస్తున్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి తనయుడు పోచారం భాస్కర్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు.

# ఫీజు కట్టలేదని నరకయాతన

## ఇబ్రహింపట్నం ప్రియాంక స్కూలు దారుణం

హైదరాబాద్,మార్చి21 (జనంసాక్షి) :

ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీ మితిమీరుతుంది.

ఫీజులు చెల్లించ లేదని.. విద్యార్థులను బస్సుల్లో కూర్చోబెట్టింది స్కూల్ యాజమాన్యం. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ప్రియాంక హై స్కూల్ యాజమాన్యం.. తల్లిదండ్రులు ఫీజులు చెల్లించడం లేదంటూ విద్యార్థులపై తమ ప్రతాపం చూపెడుతుంది. ఉదయం మంచాల, యాచారం మండలంలోని పలు గ్రామాల నుంచి ఉదయం విద్యార్థులకు పాఠశాలకు తీసుకువచ్చిన యాజమాన్యం, పాఠశాలకు దూరంగా మండే ఎండలో ఉంచారు. పాఠశాల బస్సుల పార్కింగ్ లో ఉన్న బస్సుల్లో ఉదయం నుంచి కూర్చోబెట్టి దండిస్తున్నారు. ఫీజు కట్టని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు మీడియాకు తెలియడంతో వీడియోలు చిత్రికరిస్తుండగా.. విద్యార్థులను పాఠశాలలోకి మరల పంపించేశారు. ఫీజు చెల్లిస్తామని చెప్పినా వినకుండా విద్యార్థులను ఎండలో కూర్చోబెట్టారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం గురించి మండల విద్యాధికారికి చెప్పినా పట్టించుకోవడం లేదు. ఏది ఏమైనప్పటికి ఫీజుల దోపిడీకి పాల్పడుతూ, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆ పాఠశాలలపై పర్యవేక్షణ కరువైందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.